# తెలిసింది

**వేమురాజు నరసింహారావు**

సాయంత్రం నాలుగున్నరకి చందూ బడినుంచి యింటికి రావడంతోటే, పుస్తకాల సంచీ మంచంమీద పడేశాడు. అమ్మ యింకా టిఫిన్ తయారుచేస్తోవుంది.

నాన్నగారి టేబుల్ ముందు కూర్చున్నాడు. ప్రక్కనే వున్న ఒక పైంటుతీసి, ఎర్ర సిరాలో కలంముంచి కాస్పేపు "అర్ధర్లు" వేసేశాడు. అద్దుడు పాడ్ తో ఒకసారి అద్ది, సరిచూసుకుని, సంతృప్తిపడ్డాడు. కుర్చీకి చేర్లబడి కూచుని, అలవాటుప్రకారం ఎడమ బొటనవ్రేలు నోట్లోకి పోనిచ్చాడు.

ఎడమ బొటనవ్రేలు చూడగానే ప్రొద్దుటి నొప్పి జ్ఞాపకం వచ్చింది. ఎప్పుడూ గోపన్నయ్య ముందుగా వచ్చి ఫ్రంట్ సీట్ లో కూర్చుంటాడు వాడికి అది రిజర్వు అయినట్లుగా. అందుకని, యివాళ వాడికంటే ముందు తను వెళ్ళి ఫ్రంట్ సీట్ లో కూర్చుని, వాడు రాగానే తలుపు తీశాడు. అది హఠాత్తుగా పడిపోయింది. తన వేలు అందులో యిరుక్కుపోయి చాలా నొప్పెట్టింది. నెత్తురయితే రాలేదు కాని - గోపన్నయ్య కావాలని నొక్కేసివుంటాడు తన వేలుని. లేకపోతే తన వేలు పట్టుకుని వెంటనే ఎందుకు రాస్తాడు? చెల్లి తనేచూడకుండా తలుపు వేశానని తరవాత ఒప్పుకుందనుకో! అయితేమాత్రం? గోపిగాడే తన వేలు నొక్కించి వుంటాడనే అనుమానం పోలేదు వాడికి తగినశాస్తి చెయ్యాలి.

ఆఁ - గోపన్నయ్య మొన్న రెండు పావురాల్ని తెచ్చి పెంచుతున్నాడు. ఒకటి తెల్లది. రెండవది గోధుమ రంగుది. ఒక కుండకు కన్నాలు పొడిచి అందులో వాటిని పెట్టి జాగ్రత్తగా పెంచుతున్నాడు. అందులో ఒకదాన్ని వదిలిపెట్టేస్తే సరి! తిక్క కుదురుతుంది అయ్యగారికి___లేకపోతే తన వేలు కారు తలుపులో పెట్టి ఎందుకు నొక్కించాలి?

వెంటనే లేచి, మేడమీదకు వెళ్ళి ఒక పావురాన్ని వదిలేసి వచ్చాడు. అమ్మదగ్గరకు వెళ్ళి, ఆమె యిచ్చిన టిఫిన్ తింటూ కూర్చున్నాడు.

అయిదయేటప్పటికల్లా నాన్నగారు, గోపిఅన్నయ్య వచ్చేశారు. వచ్చి రావడంతోటే తన పావురాల్ని పలకరించడంకోసం గోపీ మేడమీదకు వెళ్లాడు. నాన్నగారు, బట్టలు మార్చుకుంటున్నారు. చందూ గుండె దడదడలాడింది

గోపీ క్రిందకు రావడంతోటే "ఒరే, చందూ" అని పిల్చాడు.

"ఏంటన్నాయ్"అంటూ చందూ బయటికి ఏమీ తెలియనట్లువచ్చాడు.

"ఏరా, నా తెల్లపావురాన్ని ఎవరు వదిలిపెట్టేశారు?" అని అడిగాడు గోపీ

"ఏమో, నాకేం తెలుసు? దాన్ని

---

రుద్రుడిలా కర్ర తీసుకుని వచ్చాడు పెద్దన్న. నీ వింత పనిచేసినందుకు, చితక తన్నాడు. లోకయ్యకు ఇక్కడే కనబడింది బస్తీ.

మర్నాడు పొలంలోకి అంతా యథాప్రకారం వెళ్లేరు. ఇలా నాలుగు రోజులు గడిచాయి. ఒక రోజున టక్కరి లోకయ్యకు ధాంగ తేలు కుట్టింది. ఎడమకాలు పైకెత్తి క్రింద పడ్డాడు. ఇంటిదగ్గిర పడేశారు. అక్కడ యమబాధపడ్డ లోకయ్య ఇంటిదగ్గిర ఎడమకాలుకి కట్టుకట్టుకుని పడుకొన్నాడు. వర్షం రావడంచేత అంతా పొలం వెళ్ళకుండా పెరక్క వచ్చేశారు. ఇంద్ర పోతున్న లోకయ్యను చూసి ఆశ్చర్యపడ్డారు.

చిన్నన్న ఎడమకాలికట్టు విప్పి కుడికాలికి కట్టాడు. ప్రొద్దుటే లేచాడు లోకయ్య. "తేలుబాధ ఎలా వుందిరా" అని అడిగేరు. కుడికాలికట్టు చూసికొని కాలుపట్టుకొని "అయ్యబాబోయ్, తేలుబాధ"అని ఏడవడం మొదలుపెట్టాడు. అప్పుడు అర్థమయింది లోకయ్య బాధ అందరికీ. అందరూ ఒక్కసారి ఫక్కుమని నవ్వేరు. అందరిలోనూ చెప్పరాని సిగ్గు కలిగింది లోకయ్యకు, తన రహస్యం తెలిసిపోయినందుకు.

★

నా కాళ్లలో వదిలి వెళ్లావా?"

'ఛీ, వెధవా' నా పావురాన్ని వదిలేసి సంగనాచి కబుర్లు చెపుతున్నావా? ఒక్క తన్ను తంతి నా చూడు—"

"అమ్మోయ్. గోపన్నయ్య తంతున్నాడేవ్." అని చందూ ఒక్క కేకపెట్టి రాగం లంకించుకున్నాడు. అమ్మ పరిగెత్తుకు వచ్చింది.

"ఏరా గోపీ, బుద్ధి లేదూ? చిన్నవాడితో ఏమిటి నీకు?"

"నా పావురాన్ని వదిలేశాడే అమ్మా వీడు!"

"అందుకని చిన్న వెధవని చేసి తంతావా ?

"నేను తన్నలేదే."

"తంతానన్నాడమ్మా" అన్నాడు చందూ.

"ఒరేయ్, నీకిన్నేళ్లు వచ్చాయ్, వాడికి జ్ఞానం లేకపోతే, నీకూ లేదా? వాడితో సమంగా దెబ్బలాడతావా? నీకు ఎప్పుడొస్తుందిరా బుద్ధి?" అని అమ్మ గోపీని కేకలేసింది.

"ఒరేయ్ చందూ" అంటూ నాన్నగారు యివతలికి వచ్చారు.

"ఆ ఫైల్ మీద ఎర్ర సిరాతో గీతలు గిసిందెవడ్రా ?"

"నేను కాదు నాన్నా" అని కంగారుపడ్డాడు చందు.

"వెధవా! ఆఫీసు ఫైలుమీద ఎర్ర సిరాతో గీతలుగీసి పాడుచేసి, యింకా అబద్ధాలు కూడానా? వాడి పావురాన్ని వదిలేసి, పైగా కబుర్లు చెబుతున్నావా? అడ్డగాడిదలాగా వెధవపనులు చేసి, చిన్నవాడినని తప్పించుకుందామనుకున్నావా?" అని వాడి చెవులు పట్టుకుని, ఆఫీసు గదిలోకి తోసి, గదికి బయట గొళ్లెం పెట్టేశారు.

"చిన్న వెధవతో ఏమిటి పోనిద్దురూ" అని అమ్మ సర్దబోయింది.

"ఏయ్. నీకు తెలియదు ఊరుకో. చిన్నవాడు చిన్నవాడు అంటూ వాడిని గారం చేశావు. పెద్ద గాడిదలాగ తయారవుతున్నాడు వాడు. ఎవరన్నా వాడిమీదికి అన్యాయంగా ఎగబడితే చిన్నవాడని కాని, వీడు అడ్డమైన వెధవ పనులు చేస్తే చిన్నవాడినంటే... ఆ తలుపు గొళ్లెం నాకు తెలియకండా తీశారంటే చూడండి—"

అమ్మ మరి మాట్లాడలేదు. నాన్నగారికి కోపం వస్తే మరి తిరుగు లేదు.

చందూ లోపల ఏడ్చుకుంటూ, కాస్సేపు తలుపు దబదబా బాదాడు. ఇక చేసేది లేక ఏడుస్తూ, సోఫాలో పడుకుని నిద్రపోయాడు.

రాత్రి ఎనిమిదింటికి నాన్నగారు క్లబ్బునుంచి వచ్చారు. వస్తూనే, "చందూ ఏం చేస్తున్నాడు?" అన్నారు.

"ఏమో, ఆ గదిలోనే ఉన్నాడు"

అమ్మ ముందు కొంచెం బాధపడినా తరువాత ఊరుకుంది. అప్పుడప్పుడు కొంచెం దార్లో పడేస్తేనే గాని, వాడికి పట్టపగ్గాలుండవు అనుకుంది.

ఆఫీసుగది తలుపులు తియ్యగానే, ఏడిచి చారలుకట్టివున్న ముఖంతో చందూ సోఫాలో నిద్రపోతూ కనిపించాడు. వాడిని చూడగానే నాన్నగారికి జాలేసింది.

"ఒరేయ్, గోపీ, వాడిని లేపి, ముఖం కడుక్కోమని చెప్పి, అన్నానికి రండి."

గోపీ వెళ్ళి చందూని లేపాడు. "ఊ-నేను రాను పో" అని కాస్సేపు గునిసి, తరువాత ముఖం కడుక్కొని అన్నం దగ్గర మూతి ముడుచుకుని కూచున్నాడు.

"ఇంకెప్పుడు యిటువంటి వెధవ పనులు చెయ్యకేం" అని నవ్వుతూ నాన్నగారు అన్నారు.

చందూ యింకా మూతి బిగించాడు.

"ఊ, సరేలే, అన్నం తిను."

"నేను, తినను."

"ఏం, నిన్ను కొట్టారా, తిట్టారా! ఊరికేనే గదిలో పెట్టి

### తఖావతైన రికార్డు

ఒక హాలీవుడ్ నటి, ఒక పత్రికా విలేఖరికి కబురంపింది.

"నా పెళ్ళిళ్ళ, విడాకుల రికార్డు కాస్తసంపాదించి పెట్టగలరా" అని ప్రాధేయపడింది.

"మీ కార్యదర్శి లేరా?" అన్నాడు విలేఖరి.

"దాంతోనే వచ్చింది చిక్కు. ఆవిడగారు రికార్డు సరిగ్గా ఉంచలేదు. ఇపుడున్న రికార్డు ప్రకారం నేను మొత్తం 5 సార్లు పెళ్లి చేసుకున్నట్లుంటే, విడాకులు మాత్రం ఏడు సార్లిచ్చినట్టుంది" అంది తార.

# సమస్యలతో రణం

## గతవారం సమస్యకు జవాబు

చేప శరీరము పొడవు=X అం.
తోక పొడవు=Y అం.

అని అనుకుని లెక్క చేస్తే శరీరం పొడవు 16 అం॥ అనీ, తోక పొడవు 12॥ అనీ వస్తుంది.

చేప పొడవు=తల + శరీరము + తోక పొడవులు.

=4 అం + 16అం + 12 అం.
=32 అంగుళాలు.

గొళ్లెం వేశాం. అంతేగా?" అన్నాడు గోపీ.

"ఊహూం-నువ్వు గదిలో పెట్టించుకుని చూడు - జైలులాగ నీ కెలాగ ఉంటుందో!"

అవును పాపం! గదిలో పెట్టి గొళ్లెం వేస్తే, జైల్లోలాగ ఏమీ తోచదు. స్వతంత్రమే వుండదు. ఎన్ని ఉంటే ఏం? స్వతంత్రత లేకపోయాక? పాపం, ఆ పావురాలు ఆ కుండలో జైల్లోలాగానే ఖైదీజీవితం అనుభవిస్తున్నాయా? వాటికి మంచి తిండి పెట్టి, ఎంత మంచిగా చూస్తే మాత్రమేం? అవి ఎక్కడికి పోవాలనుకుంటే అక్కడకు వెళ్ళలేకపోయాక?

పాపం—అనుకున్నాడు గోపీ.

శ్రీమదాంధ్ర
మహాభారతము
ఉద్యోగపర్వము
వెల రూ. 1-0-0
ఆంధ్రగ్రంథమాల,
మదరాసు-1

ఇన్నాళ్ళనుంచి అవి ఎంత బాధ పడ్డాయో. తెలిసో తెలియకో చందూ ఒకదానికి స్వాతంత్ర్యం యిచ్చేశాడు. ఇక రెండోదానికి తాను యివ్వాలి. ఇకముందు ఎప్పుడూ ఏజంతువునీ, పక్షి బంధించి పెంచకూడదు అని తీర్మానించుకున్నాడు గోపీ.

ఇట్లా అనుకోవడంతో తమ్ముడి మీద ప్రేమ ఎక్కువయింది గోపీకి.

"అన్నం త్వరగా తినెయ్యరా చందూ-సినిమాకి వెళ్దాం" అన్నాడు.

చందూకి అన్నయ్యమీద మంచి అభిప్రాయం కలిగింది. పాపం, తన వేలు పొడ్చిన్న కారు తలుపులో పడేసి చితక్కొట్టింది గోపన్నయ్య కాదు. తల్లి చూడకుండా వేశానని ఒప్పుకుందిగదా! అన్నయ్య చాలా మంచివాడు. సినిమాకి తీసికెళ్తాట్ట. పాపం, అన్నయ్య ప్రేమగా పెంచుతున్న పావురాన్ని వదిలేశాడు తను.

"అన్నయ్యా, ఇంకెప్పుడూ నీ పావురాన్ని వదిలెయ్యనురా!" అన్నాడు చందూ అన్నం తింటూ.

"నేనే దాన్ని వదిలేస్తాలేరా! పాపం! దాన్ని పట్టుకుని కట్టేస్తే పాపం వస్తుంది."

"ఏదో కుర్రతనం, తెలియక మిగా పైలుమీద గీతలు గీశాడు గాని, తెలిస్తే చేస్తాడా ఏమన్నా నా?" అంది అమ్మ.

"అవునులే-యింకెప్పుడూ అల్లరి చెయ్యకేం నాన్నా?" అని నాన్నగారు అంటే—

"సరే" అని తల వూపాడు చందూ.

ఆ సాయంత్రం జరిగిన దాంతో, అమ్మకి చిన్నవాళ్ళయినా తప్పు చేసినప్పుడు వెనకేసుకు రాకూడదనీ, వాళ్ళది తప్పైనప్పుడు దండించడానికి వెనుదియ్యకూడదనీ అనిపించింది. నాన్నగారికి అనవసరంగా చిన్నపెద్దని ఏడిపించానే అనిపించింది. గోపీకి ప్రాణికోటికి తిండి కంటే స్వేచ్ఛ ఎక్కువనీ, ఇంక ఏ జీవుల్నీ పట్టి బోనులో వుంచి పెంచకూడదనీ అనిపించింది. చందూకి పెద్దవాళ్ళ విషయాల్లో జోక్యం చేసుకోకూడదని, చేసుకుంటే చిన్నవాడయినా తిట్లు, తన్నులు తప్పవని తెలిసింది.

★